ప్రజాశక్తి
మంగళవారం 1 జులై 2025 8 పేజీలు
శ్రీ పొట్టి శ్రీరాముల నెల్లూరు

మా జీవితాలతో ఆడుకోవద్దు..

మా బతుకులు వీధులపాలు చేసి మా పిల్లాపాపలను ఇబ్బందులు పెట్టొద్దని కరేడు ప్రజలు అభ్యర్థిస్తూ, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇండోర్ సోలార్ ప్రాజెక్టు పేరుతో కార్పొరేట్ శక్తులకు మా భూములు ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వమని హెచ్చరిస్తున్నారు.గూడు, కూడు వదిలి తాము ఎక్కడికి వెళ్లాలంటూ ప్రశ్నిస్తున్నారు. కరేడు భూసేకరణకు వ్యతిరేకంగా ఆదివారం జరిగిన ప్రజా ఉద్యమంతో ప్రభుత్వం, అధికారుల్లో ఆందోళన నెలకొంది.రామాయపట్నం పూర్తయ్యేలోపు సోలార్ ప్రాజెక్టును పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో భూసేకరణకు ప్రజలు ససేమిరా అనడంతో డోలనామయంలో పడ్డారు. ఈనెల 4వ తేదీ ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని ప్రభుత్వం సిద్ధమైంది. దీనిలో తమ వాణిని వినిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

- ◆కరేడు రైతుల ఆగ్రహం
- ◆కొంగు బిగించిన మహిళలు
- ◆39మందిపై నాన్‌బెయిలబుల్ కేసులు

ప్రజాశక్తి-కందుకూరు

నెల్లూరు జిల్లా, కందుకూరు డివిజన్, ఉలవపాడు మండలంలోని ఓ గ్రామం కరేడు, కలకత్తా – చెన్నయ్ జాతీయ రహదారి కేవలం ఆరు కిలో మీటర్ల దూరంలో పచ్చల పొలాల మధ్య ఆహ్లాదంగా ఉంటుంది. ఈ పంచాయతీలో సుమారు 15 వేల మంది ప్రజలు నివాసముం టున్నారు. ఎన్నో ఏళ్లుగా ప్రశాం తంగా ఉన్న గ్రామంలో పిడుగులాంటి వార్త ఇక్కడ ప్రజల కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. రామాయపట్నం పోర్టు వచ్చిన తరువాత ఇక్కడకు అనేక రకాల పరిశ్రమలు వస్తున్నాయని ప్రభుత్వం చెబుతోంది. అందులో భాగంగానే . ఇండో సోల్ (సోలార్) ప్రాజెక్టు ఏర్పాటుకు భూసేకరణ కోసం రెవెన్యూ శాఖ జూన్ 22న నోటిఫికేషన్ ఇచ్చింది.



కరేడు గ్రామం వ్యూ..

సముద్ర తీరంలో ఉన్న కరేడులో ఇండోసోల్ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు 8,338 ఎకరాల భూమిని కేటాయిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గత మార్చిలోనే ప్రకటించింది. అందులో భాగంగానే 4,855 ఎకరాల భూ సేకరణకు ఐదు నోటిఫికేషన్‌ల ద్వారా భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేశారు. కరేడు ప్రధాన గ్రామంతో రామకృష్ణాపురం, ఉప్పరపాలెం, పెద్దపల్లి పాలెం, పాతపల్లి పాలెం, అలగాయపాలెం ,వాక ,కొత్త రెడ్డిపాలెం తదితర ప్రాంతాల్లో వ్యవసాయ భూమిని భూసేకరణ నోటిఫికేషన్ ఇచ్చారు. వ్యవసాయ భూమితో పాటు 300కు పైగా ఇళ్లను కూడా ప్రాజెక్టు ఏర్పాటుకు తొలగి స్తామని నోటిఫికేషన్‌లో ప్రకటిం చారు. ఉండే ఇళ ...పంట పొలాలు ప్రాజెక్టు కోసం తీసు కుంటే మా పరిస్థితి ఏమిటనే ఆందోళన ఇక్కడ ప్రజల్లో నెలకొంది. రెక్కాడితే గాని డొక్కాడని జీవులపై ప్రాజెక్టుల పేరుతో భూసేకరణకు వీరు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పంట పొలాలను ప్రాజెక్టు కోసం ఉపయోగించొద్దని సుప్రీంకోర్టు ఉత్తర్వులున్నా ప్రభుత్వానికి పట్టడం లేదు.కృష్ణపట్నం పోర్టు నిర్మాణం సమయంలోనూ , అటు తరువాత థర్మల్ ప్రాజెక్టులు, పోర్టుల కోసం

▶ 2లో



ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం

ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర పధాన కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు

ధర్నాలో మాట్లాడుతున్న వి. వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-నెల్లూరు :పేదలకు ఎంతో ఆసరాగా ఉన్నటువంటి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రాష్ట్రంలోఅధికారంలోని కూటమి ప్రభుత్వం నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వరరావు విమర్శించారు. పేదలకు ఎంతో ఆసరాగా ఉండే గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని, ఉపాధి హామీ కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట వ్యవసాయ కార్మికులు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో రెండు మూడు గంటలు పనిచేస్తే రూ.270లు వేతనంగా అందజేసిన ప్రభుత్వం నేడు కేంద్రంలో అధికారంలోని బిజేపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వాలు కూలీలు ఉదయం 6 నుంచి12 గంటల వరకు, సాయంత్రం 3నుంచి 5 గంటల వరకు రోజుకు రెండు పూటల పనిచేయాలని ప్రకటించాయన్నారు. రెండు పూటల అంటే 10 గంటలు పనిచేయించుకొని వేతనం రూ. 270 ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గపు పాలనకు నిదర్శనమన్నారు. జిల్లాలో గతేడాది ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసేందుకు రూ.127 కోట్లు నిధులు విడుదల చేస్తే,ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కేవలం రూ.48 లక్షలు మాత్రమే నిధులు విడుదల చేసిందన్నారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పర్యవేక్షణలో ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా నిర్వహించి పేదలకు మేలు చేయడంలో డిప్యూటీ సిఎం విఫలమయ్యారన్నారు. ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం.పుల్లయ్య మాట్లాడుతూ పేదలకు ఆసరగా ఉండే చట్టాన్ని నిర్వీర్యం చేయడం తగదన్నారు. కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని జిల్లా అధికారులకు తమ సవ ుస్యలను వినిపించేందుకు ఏపి. వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, రైతులు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సమయంలో ఏపి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, పోలీసులకు వాగ్వివాదం చోటు చేసుకొని ఉద్రిక్తత నెలకొంది. కొద్దిసేపు తర్వాత పాధి హామీ పథకం ప్రాజెక్టు డైరెక్టర్‌కు తమ గోడును వినిపించి పరిష్కారం చూపించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంక టేశ్వర్లు, కెవిపిఎస్ నాయకులు ఆలూరు తిరుపాలు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు టి. మాల్యాద్రి, జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, నాయకులు బట్టా పెద్దబ్బయ్య, నక్కా రాధయ్య, పాల్గొన్నారు.

మా జీవితాలతో ఆడుకోవద్దు..!

(మొదటి పేజీ తరువాయి)

సుమారు 50 వేల ఎకరాలు తీసుకున్నారు. ఇందులో పరిశ్రమలు రాకపోగా, పారిశ్రామికవేత్తల చేతుల్లో భూమి బీళ్లుగా దర్శనమిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితులు చూసిన ప్రజలు తమ ఇళ్లు, పొలాలు పోగొట్టుకొని ఎలా జీవించాలనే ఆందోళన బాట పట్టారు. ఆదివారం జరిగిన పోరాటమే ఇందుకు నిదర్శనం. గ్రామంలోని ప్రజలంతా ఒక్కటై ఉవ్వెత్తున తరలొచ్చారు. ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వక పోవడంతో ప్రజల్లో ఆందోళన అలాగే కొనసాగుతోంది. మా ప్రాణాలు పోయినా మా భూములు ఇవ్వమని రైతులు చెబుతున్నారు. వీరంతా ఎస్‌సి, ఎస్‌టి, బిసి కులాలకు చెందిన ఎకరా, రెండెకరాల భూమి కలిగిన సన్నచిన్న కారు రైతులు. ఈనెల 4న గ్రామ సభ నిర్వహిస్తున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ తీసుకొని ప్రభుత్వానికి తెలియజే యనున్నారు. అన్ని రాజకీయ పార్టీలు కడేరు ప్రజలకు అండగా నిలస్తున్నారు...

ప్రజల అభిప్రాయాలు తీసుకుంటాం:కలెక్టర్

ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈనెల 4న ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుందని కలెక్టర్ ఒ. ఆనంద్ 'ప్రజాశక్తి'కి తెలిపారు. మూడు గ్రామ సభలు నిర్వహించి ప్రజల అభిప్రాయాలు తీసుకుంటాం. అక్కడ వారు ఎం చెప్పుకుంటారో దానిని ప్రభుత్వానికి తెలియజేస్తాం. ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదు. అన్ని విషయాలు గ్రామసభల్లో చర్చించుకొని ఓ నిర్ణయం తీసుకుంటాం. అన్నారు.

మా ప్రాణం పోయినా భూమి ఇవ్వం

కోణం వరలక్ష్మమ్మ

రామాయపట్నంలో పోర్టు వస్తే మా భూములు రేట్లు పెరుగుతాయని ఆశపడ్డాం. మా జీవితాల్లో వెలుగులు వస్తాయి. భవిష్యత్తు మారుతుందని సంబరపడ్డాం. మా కరేడు గ్రామంలో ఇండో సోలార్ ప్రాజెక్టు వచ్చి మా జీవితాలను మా భవిష్యత్తును చీకటి మయం చేస్తోందని అనుకోలేదు. మా పచ్చని పంట పొలాలను కార్పొరేట్ వాళ్లకి ఇవ్వం. కరేడు పంచాయతీలో రామకృష్ణాపురం, ఉప్పరపాలెం, పొట్టేలు కుంట కాలనీలో ఎస్సీ, ఎస్టీ కులాల్లో నివసిస్తున్నారని 167 ఇళ్లు ఖాళీ చేయాలని చెబుతున్నారు. మా ఇల్లు ఖాళీ చేయమనడం అన్యాయం. .ఇక్కడే ఉంటూ పంట పొలాలను పండించుకుంటూ, పిల్లా పాపలతో కాలువల్లో చేపలు పట్టుకుంటూ జీవనం సాగిస్తున్నాం. మమ్మల్ని వేరు చేయడం అన్యాయం. . మమ్మల్ని వెళ్లమంటే తల్లి నుండి బిడ్డను వేరు చేయడమే. . మేము ఇక్కడి నుంచి వెళ్లే ప్రసక్తే లేదు. కార్పొరేట్ కంపెనీ వాళ్ళే వెళ్లాలి.

ఉద్యమం ఉధృతం చేస్తాం..

మిరియం శ్రీనివాసులు

కడేరులో పేదల భూముల తీసుకోడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. పేదల భూములు కార్పొరేట్ శక్తులకు ఇవ్వాలని చూస్తున్నారు. ఈ భూమే వారికి జీవనాధారం. అలాంటి ఇవ్వడానికి ఎవరూ సిద్ధంగా లేరు. అన్ని రాజకీయ పార్టీలు ప్రజలకు మద్దతుగా నిలుస్తున్నాయి. ఆదివారం జరిగిన పోరాటమే అందుకు ఉదాహరణ. ఎన్నో ఏళ్లుగా ఇక్కడే ఉన్న పేద ప్రజలను తరిమేసే అధికారం ప్రభుత్వానికి లేదు.

కరేడు గ్రామంలోని పచ్చని పంట పొలాలు

బడి బయట పిల్లలను గుర్తించాలి

ప్రజాశక్తి - లింగసముద్రం

బడి బయట పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించే విధంగా అందరూ సమన్వయంతో పనిచేయాలని ఎంపిడిఒ కట్టా శ్రీనివాసులు చెప్పారు.సోమవారం స్థానిక మండల పరిషత్ అభివద్ధి కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు,మహిళా సంరక్షణ కార్య దర్శులతో సమావేశం జరిగింది. ఒకటి నుంచి 5వ తరగతి వరకు డ్రాప్ అవుట్ విద్యార్థులను గుర్తించి పాఠశాలలో చేర్పించే విధముగా కషి చేయాలన్నారు. మండల విద్యాశాఖ అధికారి శివ కుమార్, ప్రధానోపాధ్యాయులు కార్యదర్శులు వెల్ఫేర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-కందుకూరు

పట్టణంలో వీధజ దీపాల సమస్య పరిష్కరించాలని ,టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా లీక్ అవుతున్న పైపులైను తక్షణమే రిపేరు చేయాలని సిపిఎం పట్టణ కమిటీ తరపున మున్సిపల్ కమిషనర్ కె అనూష కి సోమవారం వినతినపత్రం అందజేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్ఐ గౌస్ మాట్లాడుతూ పట్టణ ప్రధాన,శివారు ప్రాంతాల్లో అనేక చోట్ల వీధి దీపాలు వెలగడం లేదని దాంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కమిషనర్ అనూష స్పందిస్తూ వీధి దీపాల సామాన్లు అడర్ పెట్టి ఉన్నాయని రాంగానే వెంటనే చేయిసానని తెలిపారు. సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు టి వెంకట్రావు ,ఎం ప్రసాద్ ,డిఎం రాయుడు పాల్గొన్నారు.

పెన్నా నీరు కలుషితం

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

డ్రెయినేజీ వ్యర్థాలు పెన్నా నది లో చేరటంతో పెన్నా నీరు కలుషిత మవుతుందని జనసేన పార్టీ సీనియర్ నేత నూనె మల్లికార్జున యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మునిసిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. గునుకుల కిషోర్,గుర్రం కిషోర్, సుల్తాన్,వర్షాచలం రాజేష్,ప్రశాంత్ గౌడ్, జనసేన నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

పొదుపు మహిళల సమస్యలు పరిష్కరించాలి : ఐద్వా

ప్రజాశక్తి-కందుకూరు

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో పొదుపు మహిళల సమస్యలు పరిష్కరించాలని, పొదుపు గ్రూపుల ఆడిటు ఉచితంగా చేయాలని కందుకూరు మున్సిపల్ కమిషనర్‌కి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. పొదుపు మహిళలు వారి పనుల కోసం మున్సిపాలిటికి వచ్చిన సందర్భంలో మెప్మా కార్యాలయంలో కూర్చోవడానికి నిలబడటానికి చాలా ఇబ్బందిగా ఉన్నదని ఉన్న చిన్న రూములో ఐదుగురు సిబ్బంది ఫర్నిచర్ కంప్యూటర్లు వున్నవని ఒక గ్రూపు కి ఇద్దరు గ్రూపు లీడర్లు వచ్చిన లేదా గ్రూపు సభ్యులు పదిమంది వచ్చినా కూర్చునే పరిస్థితి లేదన్నారు. గంటల తరబడి నిలబడాలని లేదా మున్సిపల్ కార్యాలయం చెట్లు కింద కూర్చోవాల్సి వస్తుందని తెలిపారు. తక్షణమే పొదుపు మహిళలు కూర్చోవడానికి ఏర్పాట్లు చేయాలని కమిషనర్‌కి కోరారు. ఈ సందర్భంగా మెప్మా అధికారులు మాట్లాడుతూ మీరు తెలిపిన సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా నాయకులు ఎస్.కె మున్వర్ సుల్తానా, కందుకూరు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎం పద్మ ,ఎస్ కే మల్లికా పొదుపు మహిళలు పాల్గొన్నారు

పాఠశాలను విలీనం చేయొద్దు

ప్రజాశక్తి -సైదాపురం

మండలంలో పొతేగుంట అరుంధతీయ వాడ లో ఉన్న ప్రాథమిక పాఠశాల 3,4,5, తరగతులని విలీనం చేయొద్దంటూ అంటూ సోమవారం ఎంఇఒకు విద్యార్థులు తల్లి తండ్రులు, స్థానిక సర్పంచితో కలిసి అర్జీ సమర్పించి విన్నవిం చుకున్నారు. స్థానిక పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బాలకష్ణ, స్థానిక సర్పంచ్ కుమ్మరిగుంట బుజ్జమ్మ, ఎమ్మార్పీఎస్ నాయకులు, నరసింహ, నక్కీనబోయిన గంగాధర్, పాల్గొన్నారు.

సంక్షేమం.. అభివృద్ధిని ప్రజలకు వివరిద్దాం..

ప్రజాశక్తి-కందుకూరు : సుప రిపాలన తొలి అడుగు ఇంటింటికి టిడిపిపై సమీక్షా సమావేశంలో ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం నిర్వహిం చారు.ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయ కత్వంలో కందుకూరు నియో జకవర్గం లో చేసిన అభివద్ధి సంక్షేమంపై సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి టిడిపి జులై 2 వ తేదీ నుంచి జరగనున్న కార్యక్రమం ద్వారా ప్రజలకు తెలియజేయాలని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు. కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం పై క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. తొలుత పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి ఎంఎల్ఎ, పార్టీ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ఎంఎల్ఎ మాట్లాడారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కష్ణారెడ్డి, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, పట్టణ టిడిపి అధ్యక్షులు మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు, షేక్ రఫీ వడ్డెళ్ళ రవిచంద్ర ఉన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఇంటూరి

అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

టిడ్కో గృహ నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేసి, విజయదశమి నాటికి బి, సి కేటగిరీల డబల్ బెడ్ రూమ్ గహాలను లబ్ధిదారులకు అందిస్తామని కమిషనర్ వై.ఓ నందన్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం నిర్వహిం చారు. నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, టౌన్ ప్లానింగ్ సిపి హిమబిందు, మేనేజర్ రాజేశ్వరి ఉన్నారు.

అన్నదాతలపై కేసులు సరికాదు : సిపిఐ

మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

ప్రజాశక్తి-కందుకూరు :అన్నం పెట్టే రైతులపై కేసులు పెట్టడం ఎంతవరకు న్యాయమని ఇది కూటమి ప్రభుత్వ నిరంకుశత్వానికి పరాకాష్ట అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే వి వి ప్రసాద్ మండిపడ్డారు. సోమవారం కరేడులో గ్రామ రైతులను కలిసిన ఆయన వారి ఆవేదనను విన్న తర్వాత ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. . అనంతరం కందుకూరు పట్టణంలోని సిపిఐ కార్యాల యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో మాత్రం మేము రైతు పక్షపాతులమని నమ్మబలికి గెలిచిన అనంతరం కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ రైతులను ఇబ్బందులు పెట్టడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. కరేడు గ్రామ రైతులకు న్యాయం జరిగేంతవరకు వారి వెంట మేము నడుస్తామని ఆయన తెలిపారు. రైతు సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు వి . వ ా న ు వ ా ె డ్డి , కె.వీరారెడ్డి, కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, కావలి నియోజకవర్గ కార్యదర్శి నాగరాజు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి దర్గాబాబు, ఎఐటియుసి కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి యర్రంశెట్టి ఆనందమోహన్ పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు నగరంలోని కోటమిట్ట షాదిమంజిల్ లో మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ నేతలు కోరారు. కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో డి సి చిన్నడు ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్ మాట్లాడుతూ కోట్ల రూపాయల వ్యయంతో సామాన్య మధ్యతరగతి ప్రజల కోసం నిర్మించిన షాది మంజిల్ లో మౌలిక వసతులు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెళ్లిళ్ల,కార్యాలు చేసుకునే వాళ్ళు ఇబ్బందులు పడుతున్నార న్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు శానవాజ్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్, షాజహాన్ పాల్గొన్నారు.

క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు

రూరల్ మండలం మొగళ్లపాలెం గ్రామంలో గత 15 సంవత్సరాల క్రితం మొగల్లపాలెం గ్రామ ప్రజల దగ్గర నుండి 157 ఎకరాల భూమిని ప్రభుత్వం తీసుకో ని మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం క్రికెట్ గ్రౌండ్ రన్నింగ్ ట్రాక్ ఈ మూడిటిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచన చేసి రెండు ఎకరాల భూమిలో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియాన్ని నిర్మించి ఆరు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోకపోవడం దారుణమని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ పేర్కొంది. ఈ ఇండోర్ స్టేడియం ప్రారంభోత్సవానికి ముందే శిధిలావస్థత స్థితికి చేరుకొనే ప్రమాదం ఉందని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ స్టేడియంను ప్రారంభించాలని డివైఎఫ్ఐ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులను కలిసి సమస్యను వివరించి పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం వి రమణ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బిపి నరసింహ డివైఎఫ్ఐ నగర కమిటీ సభ్యులు జగదీష్ శేఖర్ యశ్వంత్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

పిల్లలను బాగా చదివించాలి

ప్రజాశక్తి-కావలి: డాక్టర్ రామ్ సెంటర్ , విశ్వోదయ ఆధ్వర్యంలో కావలిపెంకుల ఫ్యాక్టరీ గిరిజన కాలనీలోని అంగన్ వాడీ కేంద్రంలోని చిన్నారు లకు విద్యా సామగ్రి పలకలు, పుస్తకాలు, పెన్సిళ్లు, రబ్బర్లు పంపిణీ జరిగింది. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా ఏటూరు రామిరెడ్డి, రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సామాజిక కార్యకర్త ఎం. వూలకొండారెడ్డి లు మాట్లాడుతూ గిరిజన కాలనీలోని బాలలందరు బడిలో ఉండాలని, పనిలో ఉండరాదని, బాల కార్మిక వ్యవస్థను రూపుమాపాలన్నారు. తల్లి దండ్రులు తమ పిల్లలను బాగా చదివించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శారద, కాలనీ వాసులు పాల్గొన్నారు.

తక్షణమే బ్రిడ్జినిర్మాణం చేపట్టాలి

ప్రజాశక్తి-నెల్లూరు: దగదర్తి మండలం ,అనంతవరం గ్రామ పరిధిలోని చెరువు సమీపంలో బ్రిడ్జి కూలిపోయేందుకు సిద్ధంగా ఉందని, జిల్లా అధికారులు స్పందించి ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత ప్రజలు మాట్లాడుతూ రహ దారుల సైతం ధ్వంసం అయ్యా యని, వాటికి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ల్యాప్‌టాప్‌లు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు: వికలాంగులకు జాయింట్ కలెక్టర్ కార్తీక్ ల్యాప్‌టాప్‌లను అంది ంచారు. సోమవారం ఉదయం కలెక్టోరేట్‌లోని తిక్కన ప్రాంగ ణంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 11మంది వికలాం గులకు 11 ల్యాప్ టాప్‌లను అందించారు. ఒక్కొక్క ల్యాప్‌టాప్ సుమారు 42వేలు రూపాయలు కాగా మొత్తం 4.62లక్షల విలువైన ల్యాప్ టాప్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ అయూబ్, సూపరిం టెండెంట్ సంధ్యారాణి పాల్గొన్నారు.

IN THE COURT OF XXVI ASST CITY CIVIL JUDGE, CHENNAI
E.P. No.2295 of 2022 in A.R.C. No.62 of 2019

M/s.Margadarsi Chits Pvt. Ltd.,
Rep by its Foreman Mr.R.Neelakantudu
...Petitioner /DH.R
V/s
M/s. Swastik Pipe Industries & Others
...Respondent/JD's

NOTICE TO THE RESPONDENT/ JDr NO.4

JD4) Mr.K.Gurunatham
(S/o.Mr.K.Guruvaiah), 107, 2nd Floor, Lakshmi Towers,1st Street, Gayatri Nagar, Nellore, Andhra Pradesh - 524 004

Please take notice that the above Execution Petition No.2295 of 2022 in ARC No.62 of 2019 against you by the Petitioner/ Decree Holder, this HON'BLE XXVI ASST. JUDGE, CITY CIVIL COURT, CHENNAI, ordered sale notice to you returnable by 09.07.2025 at the time of 10.30 A.M. Please be presented on that day before the said court otherwise the matter will be decided Exparte.

M.SANKAR
COUNSEL FOR PETITIONER/DH.R

IN THE COURT OF THE FAMILY JUDGE, NELLORE.
F.C.O.P.No. 115 / 2025

(In the matter of the Estate of Minors
1. Varjula Deekshitha, aged about 13 years,
2. Varjula Jahnavi Sai Sri, aged about 9 years, D/o (Late) **Phanikumar,** presently with his Mother Varjula Gayathri, R/o Door No.12/9, Ummareddygunta, Kondayapalem, SPSR Nellore City & District.)

1. Varjula Gayathri
2. Varjula Deekshitha
3. Varjula Jahnavi Sai Sri
2 & 3 are being minors rep by its Natural guardian / Mother, 1st Petitioner here in)
... Petitioners
Vs
Nil ... Respondents

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడ మేమనగా పై నెంబరు కేసులో 1వ పిటిషనరుకు భర్త గారైన లేట్ Late **Varjula Phanikumar,** మరియు 2వ, 3వ పిటిషనర్లకు తండ్రి లేట్ Late **Varjula Phanikumar** మరణించినందున ఆయన పేరుతో ఉన్న ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని మైనర్లు పిల్లలు అయిన 2వ, 3వ పిటిషనర్లుకు ఆస్తిలో హక్కుదారులు అయినందున వారి తల్లిగారైన **Varjula Gayathri** ని గార్డియన్‌గా నియమించి ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని అమ్మగా వచ్చిన మొత్తమును ఏదైనా నేషనల్ బ్యాంక్‌లో డిపాజిట్లు చేయుటకు పర్మిషన్ కోరుచూ పై కోర్టులో F.C.O.P.No. 115 / 2025 పిటిషను దాఖలు చేయగా ఆక్షేపణలు నిమిత్తం **తే22-7-2025** దిన పై కోర్టు వారు వాయిదా వేసియున్నారు. కావున ఎవ్వరికైనా ఏలాంటి ఆక్షేపణలు ఉన్నయెడల ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు పరోక్షమున తీర్మానించబడును.

Schedule & Property

SPSR Nellore District, Registration - Nellore Sub - Registration, Nellore Municipal Corporation - Nellore Bit-I area -, Plot No.11, Survey No.2054, Ummareddygunta - Muncipal Ward No.25/2, Door No.1623 - Present Door No.12/9- Assisment No.40615 House Site 85.56 out of an extent of 133.33 S.Y.Constructed ACC Asbestos sheet roofed house an extent of 576 S.F out of House Site 85.56 house site bounded by: **East:** House and site of Varjula Ramesam, **South:** Road, **West:** House of Seshagiri Rao, **North:** House of S.Ramanaiah.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
Veluru Ravi, B.A., B.L.,
T. Balasubrahmanyam, B.A., B.L.,
Advocats, Nellore.

DISTRICT MUNSIF CUM JUDICIAL MAGISTRATE AT THIRUPORUR
M.C NO. 3 / 2025

Sharmela Begum ...Petitioner
VS
Mr. Shaik Sameer Ahamad
S/o. **Sk. Khaleshvalli** ...Respondent

PRIVATE NOTICE

To,
Mr. **Shaik Sameer,** Son of **Kalesha Vali,** No. 11/29/7/5, Ramurthy peta,Kavali, Nellore district, Andhra Pradesh- 524201.

Please take notice that in the above matter the DISTRICT MUNSIF CUM JUDICIAL MAGISTRATE AT THIRUPORUR was pleased to order notice to you for your appearance on **10-07-2025 at 10.30 am** Adv Vidya Devarajan, Chennai for petitioner Mrs. Syed Sharmela Begum,Wife of Shaik Sameer ,Flat no-103,1st floor, A block, Red Rose, ETA star,OMR, Padur,Chennai-603103.

Sharmela Begum
Petitioner

PUBLIC NOTICE

The General Public is here by informing that Smt. Gaddam Aruna W/o Malakondaiah, residing at Main Village, Beeramgunta Village, Allur Mandal, S.P.S.R. Nellore District, approachedby Client's Bank, i.e., Indusind Bank Ltd., Nellore Branch with a request to advance of Housing Loan by mortgaging his property described below.

Property covered under document No. 5882/2024

SCHEDULE

S.P.S.R. Nellore District, Nellore Registration District, Allur Sub-District, Allur Mandal, Allur Nagar Panchayat, Northmopur Village, Sy. No.61-1, L.P.No.881 of site, Ward No.02, Anjaneyaswami Temple Street (Kummara Street), Assessment No. 1190004230 of property bounded by:- **East :** C.C. Road, **South :** House of Adala Prabhakar Reddy, **West :** House of Kolaparthi Hazarath, **North :** C.C. Road, Within these boundaries an extent of 46 ankanams or 368 sq. yards of site and including with all easement rights. That on behalf of my client, I caution the General Public, If any person/Institution is having any objections, Interest for the above property , intended person may contact the undersigned with relevant documentary proof substantiating his/her/their objections, claims and disputes, etc., within five (5) days from the date of this notice, failing which my client will proceed with transaction by accepting the above said property as security, as if there are no third party claims or objections in respect of the above the said property and thereafter no claims or objections will be entertained.

S.V. Vijaya Lakshmi, M. Com, B.L
Advocate,
D.No.20-1-189, 1 st Floor, Potti Sriramulu Statue Centre, Mulapet, Nellore - 524003.
Ph: 9866022728, 2306263.

In the Court of the VII Addl. District Judge : Gudur
O.S.No. 2 / 2015

Shaik Khurshid Bee - Plaintiff
Vs
1. Shaik Jeelani Begum
and 11 others - Defendants

Notice

To,
D5. Syed Sadhik Ahmad,
S/o **Karim Saheb,** R/o D.No.1-878, Banglow Thota, Mypadu Gate, Nawabpeta, Nellore City, SPSR Nellore District.
D11. D.Girija, W/o **T.Durai Raj,**
R/o D.No.2, Parthasarathi Street, Triplicane., Chennai-600005 @ Nellore.

పై నెంబరున వాది దావా షెడ్యూలు ఆస్తులను భాగపంపకములు జరిపించమని కోరుతూ పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే22-07-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yussaf, B.Com., B.L.,
K.Shafie, B.A., B.L.,
వాది తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

Before The Hon'ble Principal District Judge Cum Motor Accidents Claims Tribunal : Nellore
M.V.O.P.No. 278 / 2024

Veguru Rajendra - Claimant
Versus
1. Yanamala Polaiah
and 2 others - Respondents

Notice

To,
R2. Yekulla Vamsi Krishna,
S/o **Yekulla Sudhakar,** Owner of Offending Two wheeler Honda Motor Cycle bearing No.AP-39-JA-6848, 28-4-352, Kamaiah Street, Prasanthi Nagar, Navalakula Garden, Nellore-524002.

పై నెంబరున క్లయిమెంట్ మీపై నష్టపరిహారములు కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే16-07-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

టి.శ్రీనివాస రావు, బి.ఎ., బి.ఎల్.,
క్లయిమెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

Before The Hon'ble Principal District Judge Cum Motor Accidents Claims Tribunal : Nellore
M.V.O.P.No. 279 / 2024

Nidamanuru Venkata Chenchulu - Claimant
Versus
1. Yanamala Polaiah
and 2 others - Respondents

Notice

To,
R2. Yekulla Vamsi Krishna,
S/o **Yekulla Sudhakar,** Owner of Offending Two wheeler Honda Motor Cycle bearing No.AP-39-JA-6848, 28-4-352, Kamaiah Street, Prasanthi Nagar, Navalakula Garden, Nellore-524002.

పై నెంబరున క్లయిమెంట్ మీపై నష్టపరిహారములు కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే16-07-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

టి.శ్రీనివాస రావు, బి.ఎ., బి.ఎల్.,
క్లయిమెంట్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

IN THE COURT OF THE SEVENTH ADDITIONAL DISTRICT JUDGE, GUDUR
I.A.No. 400 of 2024
O.S.No. 94 of 2014

PELLAKURU SAGAR, alias
SARAN SAGAR - Petitioner / Plaintiff
Vs
1) **DEVIREDDY DHEERAJ REDDY**
2) **KOMMETA DIVYA** ... Respondents / Proposed Defendants 4 & 5

To,
(1) **DEVIREDDY DHEERAJ REDDY,** S/o Late **Bhaskar Reddy,** C/o Penaka Sudhakar Reddy, PANCHEDU Village & Post-524 306.
(2) **KOMMETA DIVYA,**
W/o **Uma Maheswara Reddy,**
C/o Penaka Sudhakar Reddy,
PANCHEDU Village & post-524 306

NOTICE

Whereas the Petitioner herein preferred the above I.A.No.400 of 2024 in O.S.No.94 of 2014 on the file of this Honorable Court, for impleadment of you as Defendants 4 and 5, you are hereby called upon to appear before the Honorable Court on 15-07-2025 either in person or through counsel by 10-30 a.m on the said day and answer the claim, failing which the matter will be decided exparte.

P. RAGHU RAMI REDDY
Advocate for the Petitioner

IN THE COURT OF THE SEVENTH ADDITIONAL DISTRICT JUDGE, GUDUR
I.A.No. 305 of 2024
O.S.No. 94 of 2014

PELLAKURU SAGAR, alias
SARAN SAGAR - Petitioner / Plaintiff
Vs
1) **DEVIREDDY DHEERAJ REDDY**
2) **KOMMETA DIVYA** ... Respondents / Proposed Defendants 4 & 5

To,
(1) **DEVIREDDY DHEERAJ REDDY,** S/o Late **Bhaskar Reddy,** C/o Penaka Sudhakar Reddy, PANCHEDU Village & Post-524 306.
(2) **KOMMETA DIVYA,**
W/o **Uma Maheswara Reddy,**
C/o Penaka Sudhakar Reddy,
PANCHEDU Village & post-524 306

NOTICE

Whereas the Petitioner herein preferred the above I.A.No.305 of 2024 in O.S.No.94 of 2014 on the file of this Honorable Court, for impleadment of you as Defendants 4 and 5, you are hereby called upon to appear before the Honorable Court on 15-07-2025 either in person or through counsel by 10-30 a.m on the said day and answer the claim, failing which the matter will be decided exparte.

P. RAGHU RAMI REDDY
Advocate for the Petitioner

IN THE COURT OF THE SEVENTH ADDITIONAL DISTRICT JUDGE, GUDUR
I.A.No. 401 of 2024
O.S.No. 94 of 2014

PELLAKURU SAGAR, alias
SARAN SAGAR - Petitioner / Plaintiff
Vs
1) **DEVIREDDY DHEERAJ REDDY**
2) **KOMMETA DIVYA** ... Respondents / Proposed Defendants 4 & 5

To,
(1) **DEVIREDDY DHEERAJ REDDY,** S/o Late **Bhaskar Reddy,** C/o Penaka Sudhakar Reddy, PANCHEDU Village & Post-524 306.
(2) **KOMMETA DIVYA,**
W/o **Uma Maheswara Reddy,**
C/o Penaka Sudhakar Reddy,
PANCHEDU Village & post-524 306

NOTICE

Whereas the Petitioner herein preferred the above I.A.No.401 of 2024 in O.S.No.94 of 2014 on the file of this Honorable Court, for impleadment of you as Defendants 4 and 5, you are hereby called upon to appear before the Honorable Court on 15-07-2025 either in person or through counsel by 10-30 a.m on the said day and answer the claim, failing which the matter will be decided exparte.

P. RAGHU RAMI REDDY
Advocate for the Petitioner

పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు

ప్రజాశక్తి-బిట్రగుంట

గ్రీవెన్స్ డే సందర్భంగా బోగోలు పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ జహీర్‌పై ప్రజావిజ్ఞప్తుల దినంలో వైసిపి నాయకులు కలెక్టర్ ఫిర్యాదు చేశారని మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు అబ్దుల్, జహీర్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అవినీతి పెరిగిపోయిందన్నారు. తాగునీటి అవసరాల కోసం ఏడు లక్షలు పారిశుధ్య సామాన్ల కోసం రూ.4లక్షలు ప్రత్యేక పారిశుధ్య పనుల కోసం నాలుగు లక్షల 47 వేల రూపాయలు స్వర్ణ పంచాయితీ శామ్యానాల కోసం రూ.1,60,000 ఖర్చు పెట్టినట్లుగా చూపించినట్లు, వీటిలో భారీ అవినీతి చోటుచేసుకుందన్నారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని పంచాయతీ ప్రజలు కోరారనన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-మర్రిపాడు

అచ్చమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాలు జూన్ 22వ తేదీ నుండి 29వరకు వైభవంగా జరిగాయి. నాలుగు గ్రామాలకు చెందిన ఆలయ ధర్మకర్తలు సోమవారం హుండీని లెక్కించగా రూ.85,640 వచ్చినట్లు వారు తెలిపారు. వచ్చిన ఆదాయంను ఆలయ అభివృద్ధి కోసం ఖర్చు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మోదేపల్లి అచ్చయ్య, ప్రసాద్, పెద్ద అచ్చయ్య, అజిత్ నాయుడు, చిన్న అచ్చయ్య, ఉర్లగంటి శ్రీనివాసులు రెడ్డి, అర్చకులు వెంకటేశ్వర్లు శర్మ పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని విడవలూరు మండల కేంద్రం నందు సోమవారం అన్ని శాఖల అధికారులతో సర్వసభ్య సమావేశం ఎంపిడిఒ నగేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి పొల శాఖల అధికారులు హాజరై గ్రామాల్లోని సమస్యలను తెలియజేశారు జాతీయ ఉపాధి హామీ పథకంలో సిబ్బంది మస్టర్లు నిర్వహించడంలో అవకతవకలు ఏర్పడుతున్నాయని నాయకులు గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ సమస్యను పరిష్కరిస్తామని అధికారులు చెప్పడంతో సద్దుమణిగింది ఎక్కడ ఇటువంటి సమస్యలు లేకుండా ముందు జాగ్రత్తలు చర్యలు చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడిఒ నగేష్ కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య హాస్పిటల్లో సురక్షితమైన కాన్పులు

- సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ పి.మంజూష

ప్రజాశక్తి-నెల్లూరు

హైరిస్క్ ప్రెగ్నెన్సీ మహిళలకు నెల్లూరు ఆదిత్య హాస్పిటల్‌లో సురక్షితంగా కాన్పులు జరిపే అత్యాధునిక వ్యవస్థ అందుబాటులో ఉందని హాస్పిటల్ సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ పి.మంజూష తెలియజేశారు. ఈ వ్యవస్థలో హైరిస్క్ ప్రెగ్నెన్సీ ఉన్న మహిళ ఇతర రోగాలను కంట్రోల్ చేసే నిపుణులైన వైద్యులతో సహా, తల్లీ సురక్షితంగా ప్రసవించడం, బిడ్డ క్షేమంగా ఉండటం వరకూ చూసుకునే గైనకాలజీ వైద్యుల వరకూ అందరూ ఉంటారని పేర్కొన్నారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ మహిళలు ఆదిత్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ అంటే ఏమిటి, దానికి గల కారణాలు, చికిత్సలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్సా విధానాలను ఆదిత్య హాస్పిటల్ సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ పి.మంజూషలు ప్రజల అవగాహన కోసం వివరించారు. సాధారణంగా గర్భం దాల్చిన మహిళలు ఎలాంటి సమస్య లేకుండా సాఫీగా బిడ్డను ప్రసవిస్తుంటారు. అయితే కొన్ని సందర్భాల్లో తల్లీ, గర్భంలోని బిడ్డ ఇద్దరికీ ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో తల్లి, బిడ్డను ప్రసవించడం చాలా ప్రమాదకరం. కొన్ని సందర్భాల్లో తల్లి ప్రాణాలకు గానీ, మరికొన్ని సందర్భాల్లో బిడ్డ ప్రాణానికి గానీ హాని జరిగే అవకాశాలు ఉంటాయి. దీన్నే హై రిస్క్ ప్రెగ్నెన్సీ అని అంటారని వైద్యులు తెలియజేశారు.దీర్ఘకాలిక వ్యాధులైన అధిక రక్తపోటు, గుండె జబ్బులు, కిడ్నీ వ్యాధులు, థైరాయిడ్ సమస్యలు, తదితర వ్యాధులున్న మహిళలకు ప్రెగ్నెన్సీ హై

రిస్క్ అయ్యే అవకాశం ఉందని, అలాగే గతంలో నెలలు నిండకుండా ప్రసవించడం, గర్భస్రావాలు, పుట్టిన బిడ్డలో లోపాలు, సిజేరియన్ డెలివరీ చరిత్ర ఉన్నవారికి కూడా ప్రెగ్నెన్సీ హై రిస్క్ అయ్యే ప్రమాదం ఉందని వైద్యులు వెల్లడించారు. 17 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న వారు, వయసు మీద పడ్డ వారు, ఎయిడ్స్ (హెచ్ఐవి), హెపటైటిస్, లైంగిక అంటు వ్యాధులు ఉన్న వారికి కూడా ఈ సమస్య వచ్చే అవకాశం ఉందన్నారు. ధూమపానం, మద్యపానం, మాదక ద్రవ్యాల అలవాటు ఉన్న వారికి కూడా ఈ సమస్య ఎదురయ్యే అవకాశం ఉందని చెప్పారు. గర్భంలో కవలలు, అంతకంటే ఎక్కువ మంది శిశువులు ఉండటాన్ని కూడా హై రిస్క్ ప్రెగ్నెన్సీగానే చూడాలన్నారు. గర్భం మోసే సమయంలోని చివరి నెలలో మావి గర్భాశయ ముఖ ద్వారాన్ని కప్పేస్తుందని ఆ సమయంలో కూడా ప్రసవం ప్రమాదకరంగా మారుతుందని డాక్టర్ పి.మంజూష వెల్లడించారు.

ఇలాంటి హైరిస్క్ ప్రెగ్నెన్సీ ఉన్న మహిళలకు నెల్లూరు ఆదిత్య హాస్పిటల్ లో ప్రత్యేకమైన వైద్య సదుపాయాలు ఉన్నాయని డాక్టర్ పి.మంజూష తెలియజేశారు. తల్లి, గర్భంలోని బిడ్డ ఆరోగ్య స్థితిని నిరంతరం అంచనా వేస్తూ పర్యవేక్షిస్తామన్నారు. తల్లి, గర్భంలోని బిడ్డ పరిస్థితిని బట్టి ఎప్పటికప్పుడు అధునాతనమైన అల్ట్రా సౌండ్ స్కాన్‌లు, పీటర్ హార్ట్ మానిటరింగ్ పరీక్షలను నిర్వహిస్తామన్నారు. తల్లికి ఉన్న దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రించడానికి క్రమంల తప్పకుండా మందులు ఇస్తూ, ఆరోగ్యకరమైన ఆహారం, సరైన బరువు నిర్వహణ, విశ్రాంతి ద్వారా తల్లికి ఒత్తిడి లేకుండా ఉపశమనం కల్పిస్తామని వెల్లడించారు. ప్రసవం సమయంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి ముందుగానే ప్రణాళికలను రూపొందిస్తామని, అవసరమైతే సీజేరియన్ ద్వారా డెలివరీ చేస్తామని తెలిపారు. నెలలు నిండకుండా బిడ్డ ప్రసవం అయ్యే సందర్భం, లేదా ఇతర సమస్యలతో బిడ్డ ప్రసవిస్తే, బిడ్డకు ప్రత్యేక సంరక్షణ అందించడానికి ఆదిత్య హాస్పిటల్ లో నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎన్ఐసియు) అందుబాటులో ఉందని వెల్లడించారు. అవసరమైతే కార్డియాలజిస్టులు, న్యూరాలజిస్టులు వంటి ఇతర నిపుణులతో కలిసి పనిచేసే సదుపాయం ఆదిత్య హాస్పిటల్ హై రిస్క్ ప్రెగ్నెన్సీ అనేది ఆందోళన కలిగించే విషయమే. అయినప్పటికీ ఆదిత్య హాస్పిటల్‌లో సరైన సంరక్షణ, వైద్య సేవలతో తల్లులు ఆరోగ్యకరమైన బిడ్డలను సురక్షితంగా ప్రసవిస్తారని, హై రిస్క్ ప్రెగ్నెన్సీ అని నిర్ధారణ అయితే ఆదిత్య హాస్పిటల్‌ను సంప్రదించి, సురక్షితంగా పండంటి బిడ్డను ప్రసవించాలని డాక్టర్ పి.మంజూష సూచించారు.

యుటిఎఫ్ సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల కేంద్రంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విజయ్ భాస్కర్‌రెడ్డి, సుధాకర్ ప్రారంభించారు. పండుగ వాతావరణంలో పాఠశాలలన్నింటిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించగా కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోహన్ ప్రసాద్, జిల్లా ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ నాయకుడు నాయబ్ భాషా, సీనియర్ కార్యకర్తలు వెంకటయ్య, సాంబశివారెడ్డి, టిసి వెంగయ్య, మస్తాన్ భాషా, తిరుపాలు, భాస్కర్ పాల్గొని విజయవంతం చేశారు.

రక్తదానంపై అవగాహన

ప్రజాశక్తి-దుత్తలూరు

దుత్తలూరు రెడ్‌క్రాస్ సబ్ సెంటర్ చైర్మన్, విశ్వభారతి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ నరావుల పుల్లారెడ్డి, విశ్వభారతి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పెసల కృష్ణ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ సాయిరాం మాట్లాడుతూ అవగాహన కల్పిస్తూ గత 52 రోజులుగా సైకిల్ యాత్ర కొనసాగిస్తున్నారని తెలిపారు. విశ్వభారతి స్వచ్ఛంద సేవా సంస్థలు ఆధ్వర్యంలో ఎన్నో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ రక్తదాతలకు అవగాహన కల్పిస్తూ దుత్తలూరులో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్న విశ్వభారతి స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులని ప్రత్యేకంగా అభినందించారు.

వింజమూరులో కార్పొరేట్ వైద్య సేవలు

ప్రజాశక్తి- వింజమూరు



వింజమూరు పట్టణంలోని హాస్పిటల్ రోడ్డులోని షఫీ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంత వాసులకు కార్పొరేట్ స్థాయి ఆర్థోపెడిక్ వైద్య సేవలు అందిస్తున్నారు. గత 33 సంవత్సరాలుగా డాక్టర్ షఫీముల్లా ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ హాస్పిటల్ ఈ ప్రాంత వాసులకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందిస్తూ ప్రస్తుతం మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌గా రూపుదిద్దుకుంది. తండ్రి బాటలోనే కుమారుడు డాక్టర్ షర్ఫుద్దీన్ ముల్లా కు గల్ఫ్, విదేశీయ అవకాశాలు వచ్చిన వాటిని వదులుకొని తండ్రి ఆశయాల ను స్ఫూర్తిగా తీసుకొని జిల్లాలోని మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలోని వింజమూరు పరిసర ప్రాంత ప్రజలకు సేవ చేయాలని సదుద్దేశంతో వింజమూరు కేంద్రంగా ఆర్థోఫెడిక్ సర్జన్‌గా సేవలందిస్తున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు ,చెన్నయ్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఈ ప్రాంత వాసులకు అత్యాధునిక పద్ధతుల్లో కార్పొరేట్ స్థాయి ఆర్థోపెడిక్ సేవలు తమ హాస్పిటల్ లోనే అందిస్తున్నామని తెలియజేశారు. తమ హాస్పిటల్‌లో నడుము నొప్పి, మోకాళ్ల నొప్పి, మెడ నొప్పి, భుజం నొప్పి, స్పోర్ట్స్ ఇంజురీస్, కీళ్ల వాతము, విష జ్వరాల తర్వాత వచ్చు కీళ్ల నొప్పులకు, అన్ని రకాల నొప్పులకు, తుంటి నొప్పులకు, తుంటిమార్పిడి ఆపరేషన్లు, మోకాళ్ల మార్పిడి ఆపరేషన్లు, నడుము నొప్పికి డిస్క్ ఆపరేషన్, భుజాలలో తెగిన నరాలకు కీ హోల్ సర్జరీ అనగా ఆర్థోస్కోపీ ద్వారా నయం చేయబడునని తెలియజేశారు. పోలియో సంబంధిత సమస్యలను చూడబడును. అంతేకాకుండా సి-ఆర్ ఉపయోగించి ఆధునిక పద్ధతుల్లో ఆపరేషన్ చేస్తున్నామన్నారు. అంతేకాకుండా అత్యాధునిక లేబొరేటరీ, ఆధునిక ఆపరేషన్ థియేటర్, డిజిటల్ ఎక్స్‌రే వంటి సదుపాయాలు కూడా తమ ఆసుపత్రిలో ఉన్నాయని తెలియజేశారు.

డాక్టర్స్‌డే శుభాకాంక్షలు
శ్రీరాం చిన్నపిల్లల హాస్పిటల్
చిన్న పిల్లలు మరియు నవజాత శిశు వైద్య నిపుణులు
లతా థియేటర్ వెనుక, కావలి, ఫోన్: 08626-242424, 8978882073
సంప్రదించువేళలు
ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 2.50 ని॥ల వరకు
సా॥ 6:30 ని॥ల నుండి రా॥ 9.30 ని॥ల వరకు
Facilities:
NICU (A/C) INCUBATORS
PHOTOTHERAPY
డా॥ శ్రీరాం మనోహర్ బాబు, M.B.B.S., D.C.H., P.G.P.N

డాక్టర్స్ డే శుభాకాంక్షలు
Happy Doctor's Day
సుస్మిత నర్సింగ్ స్కూల్ & నెల్లూరు స్కూల్ ఆఫ్ నర్సింగ్
చైతన్యపురి, వేదాయపాలెం, నెల్లూరు -4, ఫోన్: 9849165852, 9246777780
Recognised by Govt. of A.P. & Indian Nursing Council, Newdelhi
P.M.R Estate, Chaitanyapuri, Vedayapalem, Nellore-4
మా సంస్థ ప్రత్యేకతలు
100% JOB GUARANTEE
- అనుభవజ్ఞులచే విద్యాభోధన M.D., MBBS (డాక్టర్లు) M.Sc.,(N)., B.Sc.,(N)
- అత్యధునిక ల్యాబ్స్ (డిపార్ట్‌మెంట్‌వారిగా)
- బాలబాలికలకు వేరువేరుగా హాస్టల్ వసతి
- పరిశుభ్రమైన భోజనశాల
- స్వంత వాహనములు
- పటిష్టమైన భద్రత సి.సి కెమెరాలతో
- 5000 పైబడిన పుస్తకాలతో లైబ్రరీ
- T.V., ఇన్ క్యాంపస్ ఫోన్ & గేమ్స్
- ఇంగ్లీష్ క్లాసులు
పి. మల్లిఖార్జునరావు, కరస్పాండెంట్

Your future is our Vision
శ్రీ పద్మావతి కాలేజ్ ఆఫ్ నర్సింగ్
Happy Doctor's Day
Recognised by Govt. of Andhra Pradesh & A.P. Nursing Council, INC - Affiliated by Dr. YSR University of Health Sciences, Vijayawada, A.P.
4 Year B.Sc., Nursing Course
2 YEAR POST BASIC B.Sc. NURSING COURSE
అడ్మిషన్స్ ప్రారంభమైనవి.
B.Sc., Nursing, GNM / ANM
బి.వి.హెచ్.వి. ప్రసాద రావు
Secretary & Correspondent
చైతన్యపురి, వేదాయపాలెం, నెల్లూరు - 524 004. ఆంధ్రప్రదేశ్.
సెల్: 9246 437 438, 8500 145 135

'సుస్మిత' నర్సింగ్‌లో ఉద్యోగవకాశాలు మెండు..

- సుస్మిత నర్సింగ్ స్కూల్ అండ్ నెల్లూరు స్కూల్ ఆఫ్ నర్సింగ్ కరస్పాండెంట్ పి. మల్లికార్జునరావు

ప్రజాశక్తి-నెల్లూరు

1988 సంవత్సరం నాడు నెల్లూరు హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీని స్థాపించి సుస్మిత నర్సింగ్ స్కూల్, నెల్లూరు స్కూల్ ఆఫ్ నర్సింగ్ ద్వారా వేలాదిమంది నిరుద్యోగులకు ఎఎన్ఎం నర్సింగ్ కోర్స్, స్టాఫ్ నర్సింగ్ కోర్స్, ల్యాబ్ టెక్నీషియన్, కోర్సులలో శిక్షణ ఇచ్చి ఎంతోమంది నిరుద్యోగ యువతకు చేయూతనిచ్చి ప్రభుత్వం ఉద్యోగంలో స్థిరపడే అవకాశం కల్పించిది. మా సమస్య అని సగర్వంగా తెలియజేస్తున్నామన్నారు. నేడు మంచి భవిష్యత్తు గల 100శాతం ప్రభుత్వ ఉద్యోగం మరియు దేశ విదేశాల్లో నర్సింగ్ సేవలు ఆవశ్యకతను గుర్తించి స్వశక్తిపై నిలబడాలనుకున్న మీ కల ప్రభుత్వ ఉద్యోగం చేయాలనుకున్న మీ ఆశ నెరవేర్చుకుంటకు అద్భుతమైన కోర్సులు నర్సింగ్ కోర్స్ లే అందుకే నర్సింగ్ కోర్సులు స్థాపించాలన్న సుదుద్దేశంతో 1988 లో నెల్లూరు హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నీ సేవాభావంతో స్థాపించి ఈ సంస్థను సొంత భవనంలో అధునాతన వసతులతో ఉన్న విద్యను ప్రయోగాత్మకతంగా బోధించుచు 100శాతం క్యాంపస్ సెలక్షన్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించి నర్సింగ్ విద్య కే గుర్తింపు తెచ్చే విధంగా 1988 నుండి అనగా 30 సంవత్సరాల నుండి నర్సింగ్ ఉన్నత ప్రణాలాలతో శిక్షణ ఇస్తున్నామన్నారు. నేడు ఎల్లూరు గవర్నమెంట్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్ లో 750 బెడ్స్ తో రావడం అనేది నెల్లూరు జిల్లా వాసులందరికీ వరం లాంటిది. ఈ హాస్పిటల్‌లో తమ విద్యార్థులకు క్లినికల్ ట్రైనింగ్స్ సౌలభ్యం కల్పిస్తున్నాము. రానున్న రోజుల్లో వేలాదిమంది నర్సింగ్ ఉద్యోగములు పత్తి చేయనున్నారు. కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సభ్యులు చేసుకొని నర్సింగ్ శిక్షణను గుర్తుచేసుకొని ప్రభుత్వ ఉద్యోగం అనే కలను నిజం చేసుకోవాలని కరస్పాండెంట్ పి. మల్లికార్జునరావు తెలిపారు.

'మన చేతుల్లోనే మన ఆరోగ్యం'

- మాదాల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ మాదాల వెంకట తరుణ్

ప్రజాశక్తి-నెల్లూరు

ఆహారపు అలవాట్లు వ్యాయామం శారీరక శ్రమ సమయపాలన ఒత్తిడిపై జాగ్రత్త తీసుకుంటే మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని మాదాల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మాదాల వెంకట తరుణ్ పేర్కొన్నారు. ప్రధానంగా గ్యాస్టిక్ సమస్య కొన్ని రకాల గ్రూప్ రుగ్మతల వస్తుందన్నారు. గొంతు గుండెలో మంట కేపులు రావడం మింగుడు పడకపోవడం తిన్న ఆహారం గొంతులోనే ఉండటం, కళ్ళు మండటం తలనొప్పి ముక్కులోకి ఆహారం రావడం, వాంతులు, నడుము నొప్పి నిద్రలేమి ఇవన్నీ గ్యాస్టిక్ సూచనలు అన్నారు. ఇవి ప్రధానంగా థైరాయిడ్స్ సమస్య ఉన్నవారికి ఉబకాయం, కొన్ని ఆహారపు అలవాట్లు, స్మోకింగ్, ఆల్కహాల్ తీసుకోవడం, ఫ్యాటీ ఫుడ్, ఆమ్లం సంబంధిత ఆహారం తీసుకోవటం, స్వీట్లు అతిగా తినడం వంటి అలవాట్లు ఎక్కువగా ఉన్నవారికి ఈ వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. పడుకున్నప్పుడు సమయంలో ఆహారం గొంతులోకి రావడం కడుపులో మంట అనీజీగా ఉండటం వంటివి ఈ వ్యాధి లక్షణాలని తెలిపారు గ్యాస్టియా సో పేజియల్ రిప్లెక్స్ డేసీస్ రెండు రకాలుగా ఉంటాయి అన్నారు మొదటి శరీరం లోపల అంతర్గతంగా ఉండే సమస్య కాగా మరోది బాహ్య సమస్యలు ఉండేదిగా విభజించారన్నారు. అంతర్గతంగా ఉండే వాటిలో కడుపులో సమస్యలు ఉన్నప్పుడు అల్సర్ ఉన్నప్పుడు, జీర్ణాశయంలో పుండ్లు ఉన్నప్పుడు వస్తుందని తెలిపారు. వాటిని చాలా సులభంగా గుర్తించవచ్చున్నారు. ప్రధానంగా ఈ సమస్య ఉన్నవారు ఆహారం తిన్నప్పుడు కడుపులో నొప్పి వస్తుందన్నారు. ఆహారం తీసుకోకపోతే ఎలాంటి నొప్పి ఉండదని తెలిపారు. అదే చిన్న పేగులో పుండ్లు ఉంటే ఆహారం తీసుకున్న తర్వాత నొప్పి తగ్గుతుందని, తినకపోతే నొప్పి ప్రారంభమవుతుందన్నారు. వీటిని ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన అవి కేన్సర్‌గా మారే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. కాబట్టి ఇలాంటి సమస్యలు ఉన్నవారు వెంటనే వైద్యులను సంప్రదించటం ఎంతో మేలు అన్నారు. ఎండోస్కోపీ ద్వారా వ్యాధి నిర్ధారించి వెంటనే పుండ్లను తొలగించే అవకాశం ఉందన్నారు. కొంతమందిలో ఎలాంటి వ్యాధి లక్షణాలు లేకున్నా కడుపులో నొప్పి ఆకలి తగ్గటం, మలంలో రక్తం పడటం, వంటి లక్షణాలు కనిపించవచ్చని తెలిపారు. ఈ లక్షణాలు ఉన్నవారు కూడా వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ఇలాంటి వారు మరింతగా మానసిక ఒత్తిడికి గురై వ్యాధి వేగంగా పెరిగే అవకాశం ఉందన్నారు. గ్యాస్టిక్ సమస్య రాకుండా పీచు పదార్థాలు కలిగిన ఆహారం ఎక్కువగా తీసుకోవాలన్నారు. కొవ్వు పదార్థాల ఆహారం తీసుకోవటం పొగ తాగటం మానేయటం, మద్యపానం అతిగా సేవించకుండా ఉండటం, మానసిక ఒత్తిడి తగ్గించుకోవడం, కల్తీ లేని ఆహారం తీసుకోవడం, సక్రమంగా నిద్రించటం, స్పైసీ ఫుడ్లను తగ్గించుకోవడం, మెడిటేషన్ యోగా వంటివి చేయడం ద్వారా వ్యాధికి దూరంగా ఉండవచ్చని డాక్టర్ మాదాల వెంకట తరుణ్ తెలిపారు. అదేవిధంగా తాజా పండ్లను తీసుకోవడం ఎంతో మంచిదన్నారు.

నర్సింగ్ చదువుతో ఉన్నతస్థాయి

- శ్రీ పద్మావతి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కరస్పాండెంట్ బి. వి. హెచ్. వి. ప్రసాద్ రావు

ప్రజాశక్తి-నెల్లూరు



ఈరోజుల్లో ప్రపంచవ్యాప్తంగా, మనదేశంలో నర్సింగ్, పారా మెడికల్ సిబ్బంది కొరత చాలా ఎక్కువగా ఉన్నది. ఒక్క మన దేశంలోని సుమారు పది లక్షల మంది నర్సింగ్, పారా మెడికల్స్ సిబ్బంది కొరత ఉన్నది మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ కోర్స్ చేసిన వారికి ఎన్నో అవకాశాలు ఎదురు చూస్తున్నాయనడంలో ఎంత మాత్రం అతిశయోక్తి కాదు బిఎస్‌సి నర్సింగ్ పోస్ట్ బేసిక్ బిఎస్‌సి నర్సింగ్ చదివిన వారికి గవర్నమెంట్ వారు ఎంఎల్‌హెచ్‌పి ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలు ఎక్కువగా కలవు. జిఎన్ఎమ్, ఎఎన్ఎం నర్సింగ్ పారా మెడికల్ కోర్సులు చదివిన వారికి ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా కలవన్నారు. గవర్నమెంట్ మెడికల్ కాలేజీలలో ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కార్పొరేట్ హాస్పిటల్స్, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లో సిబ్బంది కొరత చాలా తీవ్రంగా ఉండబోతుందన్నారు. ఒక్క విధంగా చెప్పాలంటే మిగతా వృత్తి విద్యా కోర్సుల కంటే రాష్ట్ర దేశవిదేశాలలో సైతం త్వరగా స్థిరపడేందుకు ఈ నర్సింగ్, పారా మెడికల్ ఎంతో ఉపయోగకరంగా ఉన్నవని తెలిపారు. బిఎస్‌సి నర్సింగ్, పోస్ట్ బేసిక్ బిఎస్‌సి నర్సింగ్, జిఎన్ఎమ్, ఎఎన్ఎం నర్సింగ్ అలాగే వివిధ రకాలైన పారా మెడికల్ కోర్సులు ఉదా"మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మేల్), డి.ఎం.ఎల్.టి. ల్యాబ్ టెక్నీషియన్, ఎక్స్‌రే టెక్నీషియన్, మొదలైన పారా మెడికల్ కోర్సులు పూర్తి చేసిన వారికి రాష్ట్రం, దేశంలోనే కాక అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా లాంటి విదేశాలలో సైతం ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా కలవని తెలిపారు.

కంటిచూపుపై జాగ్రత్తలు పాటించాలి

- డాక్టర్ పి.రాజశేఖర్, సీనియర్ రెటీనా, క్యాటరాక్ట్ శస్త్రచికిత్స నిపుణులు

ప్రజాశక్తి-నెల్లూరు

సర్వేంద్రియం నయనం ప్రదానం అంటారు. కళ్ళను కాపాడుకోవడం ఎంతో ముఖ్యం. మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లు, విటమిన్ల లోపం, మొబైల్‌ఫోన్‌లకు అంకితమై అదేవిధంగా చూడడంతో వయస్సుతో సంబంధం లేకుండా కంటి సమస్యలు ఎదురవుతున్నాయని కంటి వైద్య రంగంలో దశాబ్దం మేర అనుభవం కలిగిన కంటి వైద్య నిపుణులు డాక్టర్ పి.రాజశేఖర్ తెలియజేశారు. జిల్లాలో ప్రతి వంద మందిలో 30 మందికి పైగా కంటి సమస్యలతో బాధపడుతున్నారు. సాధారణంగా 40యేళ్ళ దాటిన వారిలో కంటిసమస్యలు మొదలయ్యే అవకాశం వుంది. కాలానుకనుగుణంగా మార్పులతో వయస్సుతో సంబంధంలేకుండానే కంటి సమస్యలు వస్తున్నాయి. వాటికి ప్రధాన కారణం మానసిక ఒత్తిడి, ఇతర కారణాతో కంటి రక్తనాళాలు మూసుకుపోవడం, గుండెపోటు, అధిక రక్తపోటు, మధుమేహం, శరీరం ఇన్‌ఫెక్షన్ ఉండడంతో సిరలు మూసుకుపోతాయి. చిన్నారులు ఎక్కువ సేపు ఎలక్ట్రానిక్ స్రీన్‌లు చూస్తే వారి కళ్ళు ఒత్తిడి, అలసటకు గురవుతాయి. దీని వల్ల దృష్టి లోప పిల్లలు శారీరక ఎదుగుదలపై ప్రభావం చూపుతుంది. పిల్లలు నిటారుగా కూర్చొని కంటికి పుస్తకానికి కనీసం 30 సెంటీమీటర్ల దూరం ఉండేలా చూసుకోవాలి. అదేవిధంగా ఎక్కువగా ఫోన్లు టివిలు చూడడం తగ్గించడం మంచిది. అదేవిధంగా డాక్టర్ ఐ హాస్పిటల్‌లో ఆరోగ్య శ్రీ, ఇహెచ్‌ఎస్, అన్ని ప్రయివేటు ఇన్సూరెన్స్‌ల ద్వారా నిపుణులైన డాక్టర్‌ల బృందంతో కంటి వైద్యం అందిస్తున్నారు.

నిపుణులతో అందించే ప్రత్యేకతలు : 1.శుక్లము (క్యాటరాక్ట్) ఆపరేషన్‌లు 2. కంటి నరము (రెటీనా) అపరేషన్‌లు 3. నల్లగుడ్డు కంటి గాయాల ఆపరేషన్‌లు 4. గ్లాకోమ అండ్ న్యూరో ఆప్తాల్ సేవలు 5. లాసిక్ లేజర్ సేవలు 6. డ్రై ఐ క్లీనిక్.

రైతాంగ సమస్యల పరిష్కారానికి వినతి

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మండలం రైతు సంఘం కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ డే సందర్భంగా ఆత్మకూరు తహశీల్దార్‌కు పలు సమస్యలపై రైతుల తోటి కలిసి వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎపి రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు లక్కు కృష్ణ ప్రసాద్, కౌలు రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీపతి మాట్లాడుతూ నియోజకవర్గంలో ముమ్మరంగా వరినాట్లు ప్రారంభమయ్యాయని అందుకు తగిన విధంగా యూరియా సరఫరా లేదని ఆత్మకూరు నియోజకవర్గ స్థాయిలో సుమారు లక్ష ఎకరాల సాగు జరుగుతుండగా మూడు లక్షల యూరియా బస్తాలు అవసరం ఉండగా వ్యవసాయ శాఖ జెడి 22వేల యూరియా బస్తాలను సరఫరా చేసినట్లు పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. పేద మధ్యతరగతి బలహీనవర్గాలకు కేటాయించిన భూములను సిజెఎఫ్ఎస్ ఏర్పాటు చేసి తదనంతరం రద్దు చేసినప్పటికీ వారికి ఇచ్చిన భూములను తిరిగి పట్టాలు ఇవ్వడం లేదని సంబంధిత రైతులతో కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఆత్మకూరు పట్టణంలో వాగు పోరంబోకు స్థలం 581, సర్వే నంబర్ 1901లో 2006వ సంవత్సరంలో ఎస్ఆర్‌జె డిగ్రీ కళాశాల వారికి 15 ఎకరాల స్థలం కేటాయించారని ఆ స్థలంలో 20 సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఎటువంటి నిర్మాణాలు చేపట్టలేదని ఆ స్థలం కేటాయింపులోనే సరైన పద్ధతులు అవలంభించలేదని 2012వ సంవత్సరంలో ఆ స్థలం విషయమై రెవెన్యూ అధికారులు ఆంక్షలు విధించగా కళాశాల యాజమాన్యం మేనేజర్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించి స్టే పొందారని 2024 సెప్టెంబర్‌లో స్టే రద్దు పరచుకుని కేసును ఉపసంహరించుకున్నారని ఆ తర్వాత ఈ స్థలాన్ని మరొకరికి అప్పగించి కేటాయించిన కళాశాలకు కాకుండా ఇతర ప్రయోజనాలకు వాడుతున్నారని, ఈ మట్టి తోలకం క్రమ పద్ధతి లేకుండా వీవర్స్ కాలనీ ప్రజలు నివసించే స్థలంలోనూ రోడ్లలోనూ తోలారని వీవర్స్ కాలనీ ప్రజలు గ్రీవెన్స్ డే సందర్భంగా రైతు సంఘం నాయకులతో కలిసి వినతిపత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో పలువురు రైతులు, రైతు సంఘాలు గంటా లక్ష్మీపతి, లక్కు ప్రసాద్, శ్రీనివాసులు రెడ్డి, పెంచలయ్య, హజరత్ అమ్మ, ఆర్.వెంకటేశ్వర్లు, తోడేటి.పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి-వింజమూరు

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ సారథ్యంలో శ్రీ నేతాజీ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ జాబ్‌మేళాలో 20 కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూల్ పూర్తయిన వారికి అక్కడికక్కడే నియామక పత్రాలను అందజేశారు. సుమారు 1000మంది వికీ ఉద్యోగాల కల్పన ఇంటర్వ్యూలో ముఖ్య ఉద్దేశమని డిస్టిక్ సిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ అబ్దుల్ ఖయ్యూం రీజనల్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కిరణ్మయి పర్యవేక్షణలో కంపెనీల హెచ్‌ఆర్‌ఓలు యువతీ యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, చంద్ర, మానస, టిడిపి మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి, గూడా నర్సారెడ్డి, సర్పంచ్ ఎన్ సృజన, వి సుబ్బారెడ్డి, కోడూరు నాగిరెడ్డి, ఎం శ్రీనివాసులు నాయుడు, చల్లా శ్రీనివాసులు, నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు, కోఆర్డినేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆందోళన చేపడుతున్న ఉపాధి హామీ కూలీలు

'ఉపాధి' కూలీల ఆందోళన

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని పుల్లాయపల్లి గ్రామంలో ఉపాధి హామీ మస్టర్లు గల్లంతయ్యాయని స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఎదుట సోమవారం ఉపాధి హామీ గ్రామ మహిళలు ముట్టడి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో పలుసార్లు మస్టర్లు గల్లంతు అవుతున్న పట్టించుకోక పోవడంతో తరుచూ ఇలాంటి వాటితో తాము మోసపోతున్నామన్నారు. గతవారం మస్టర్లు ఒక్కసారిగా గల్లంతు అయ్యాయాన్ని వాపోయారు. చేసిన పనులకు రావాల్సిన నగదను ఇప్పించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంధించిన ఎంపిడిఒ అప్పాజీ మరోసారి ఇలాటివి జరగకుండా చూస్తామని గ్రామ మహిళలకు గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

ఆత్మకూరులో నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ముఖ్యమంత్రి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు టిడిపి జాతీయ కార్యాలయం నుండి వచ్చిన అబ్జర్వర్ జాఫర్ షరీఫ్, ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీలు ఎన్నుకున్నారు. 21వ వార్డు కాసా రాధాకృష్ణ, 05వ వార్డు నలిశెట్టి సీనయ్య, 20వ వార్డు గురునాథ సీనయ్య, 09వ వార్డు కొప్పోలు ప్రదీప్‌రెడ్డి, 23వ వార్డ్ మాదాల ప్రసాద్ నాయుడులను మున్సిపాలిటీ వార్డుల పరిధిలోని నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మహబూబ్ బాషా, కొప్పోలు రమాదేవి, సూరా భాస్కర్ రెడ్డి, పొడమేకల పెంచలయ్య, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, కొప్పోలు చిన్నపరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అత్తామామలను హతమార్చిన అల్లుడు

- అక్కడికక్కడే మృతి - భార్యకు తీవ్ర గాయాలు
- పరారీలో నిందితుడు

ప్రజాశక్తి దుత్తలూరు

మద్యం మత్తులో మచ్చు కత్తితో కట్టుకున్న భార్యతోపాటు అత్త, మామలపై విచక్షణా రహితంగా దాడి చేయడంతో అత్త మామలు అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్ర గాయాలతో భార్య తప్పించుకున్న సంఘటన ఆదివారం రాత్రి దుత్తలూరు పంచాయతీ పరిధిలోని కమ్మవారిపాళెం సమీపంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో చోటుచేసుకుంది. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ పి.ఆదిలక్ష్మి తెలిపిన వివరాల మేరకు.. ఎస్‌టి కాలనీకి చెందిన ఏలూరి వెంగయ్య, అంకమ్మలు భార్యాభర్తలు. వీరికి ముగ్గురు సంతానం. వెంగయ్య కర్ర కొట్టి పనికి వెళుతుండగా, అంకమ్మ ఇతరత్రా పనులు చేసుకుని జీవనం సాగిస్తుంటారు. మద్యానికి బానిసైన వెంగయ్య గత కొన్ని నెలలుగా భార్యను అనుమానిస్తూ తరచూ వివాదానికి దిగేవాడు. ఈ తరుణంలో ఆదివారం కాలనీలో కొందరితో కలిసి అంకమ్మ సమీప గ్రామంలోని చెరువుకు చేపల కోసం వెళ్లింది. చేపలు విక్రయించగా వచ్చిన రూ.300 నగదుతో సాయంత్రం ఇంటికొచ్చింది. ఇంటికొచ్చిన అంకమ్మతో వెంగయ్య ఎవరికి చెప్పి చేపలకు వెళ్లావు. నేనెళ్లి మందు తాగొచ్చి నీ అంతు చూస్తానంటూ తీవ్ర వాగ్వివాదానికి దిగాడు. భయభ్రాంతులకు గురైన ఆమె సమీపంలో ఉన్న తన తల్లిదండ్రుల ఇంటికెళ్లింది. అనంతరం మద్యం పూటుగా సేవించిన వెంగయ్య అంకమ్మ తన అమ్మవాళ్ల ఇంట్లో ఉందని తెలుసుకుని కత్తితో పట్టుకుని అక్కడికెళ్లి వివాదానికి దిగాడు. ఉన్నట్టుండి దీనకంతటికి కారణం అత్తామామలేనని బావించి ఒక్కసారిగా తొలుత ఇంట్లో కుర్చీలో కూర్చొని ఉన్న అత్త చలంచర్ల జయమ్మ (59)పై, అడ్డొచ్చిన మామ కల్లయ్య (64)ను ఇంటి ఆరుబయట కత్తితో విచక్షణారహితంగా దాడి చేశాడు. తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందారు. అక్కడే ఉన్న భార్యపై కూడా కత్తితో దాడి చేయడంతో ఆమె తీవ్ర గాయాలపాలై అక్కడి నుంచి పరారైంది. దాడి అనంతరం వెంగయ్య కత్తి తీసుకుని పరారయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడ్డ అంకమ్మను చికిత్స నిమిత్తం ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కాలనీలో దారుణ హత్యలు చోటుచేసుకోవడంతో విషాదచాయలు అలుముకోవడంతో కాలనీ వాసులు భయభ్రాంతులకు గురయ్యారు. అనంతరం మృతదేహాలకు పోస్టుమార్గం నిర్వహించి కుటుంబ సభ్యులకు అందజేశారు. సంఘటనా స్థలాన్ని ఉదయగిరి సిఐ వెంకటరారావు. ఎస్ఐలు ఆదిలక్ష్మి, రఘునాద్ పరిశీలించి కేసు నమోదు చేస్తున్నారు. పరారైన వెంగయ్య కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.

పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పంచాయతీ కార్యదర్శుల కార్యవర్గం ఎన్నిక సోమవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షులుగా అగ్నిగుండాల నాగూర్ బీ, ఉపాధ్యక్షులుగా బసిరెడ్డి చంద్రశేఖరయ్య, కార్యదర్శిగా నల్లిపోగు చిన్నబాబును కోశాధికారులుగా ఆవుల వెంకట రమణయ్య, షేక్ మహబూబ్ బాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యదర్శుల హక్కుల సాధన కోసం కృషి చేస్తామని ఐక్యతతో ప్రతి సమస్యను ముందుకు తీసుకెళ్లి పరిష్కరించుకునేందుకు ప్రతిఒక్కరూ కలిసి రావాలని వారు కోరారు. అనంతరం ఎంపిడిఒ అప్పాజీ వారిని శాలువాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ఇఒఅండ్‌పిఆర్‌డి కరిముల్లా, శ్రీనివాసులు, ప్రసన్న, తేజ, జీవన్ కుమార్, దస్తగిరి, మౌలాలి, ఖాదర్, కరిముల్లా, 17 పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

కౌలుకార్డులకు దరఖాస్తులు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని కౌలు రైతులు అందరూ కౌలు కార్డు పొందుటకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు పత్రికా ముఖంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు కార్డు పొందాలంటే భూమి యజమాని ఆధార్ కార్డు, వన్ బి, కౌలు దారుని ఫోటో, ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్, భూ యజమాని దగ్గర 11 నెలల వరకు తమ భూమిని సాగు చేయుటకు రాసి ఇచ్చిన ఒప్పంద పత్రం వగైరా తీసుకుని, వ్యవసాయ సిబ్బంది ద్వారా సంబంధిత విఆర్‌ఒను కలిసి నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

కాకాణి అరెస్ట్ అప్రజాస్వామికం

ప్రజాశక్తి-బిట్రగుంట

మాజీ మంత్రి, జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికమని మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు అన్నారు. సోమవారం వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరరఘు మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందని అన్నారు. రెడ్‌బుక్ పాలనలో భాగంగా వైసిపి నాయకులను కార్యకర్తలను అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపి వేధిస్తుండడంతో కార్యకర్తలకు భరోసా కల్పిస్తూ కూటమి ప్రభుత్వ దుర్మార్గాలను ప్రజలకు తెలియజేస్తున్నాడనే కారణంతో అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి ఎకె సుందర్‌రాజ్, సీనియర్ నాయకులు అంకులయ్య, తోటపల్లి సాగర్, జనార్ధన్‌రెడ్డి, వేణు, పాపయ్య, సాల్మన్‌రాజ్, ఎస్‌సిసెల్ అధ్యక్షులు కళ్యాణ్, మైనార్టీ నాయకులు నాయబ్ రసూల్, యువత నాయకులు వరుణ్, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నగదు ప్రోత్సాహకాలు అందజేత

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని చుంచులూరు ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం జరిగిన పదవ తరగతి ఫలితాల్లో మొదటి ఐదు స్థానాలు సాధించిన లహరి, సమీరా, చరణ్, కీర్తి, శృతిలకు వరుసగా రూ.8 వేలు, రూ.7 వేలు, రూ.6 వేలు, రూ.5 వేలు, రూ.4వేలు వంతున చుంచులూరు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి చింతంరెడ్డి సిద్ధారెడ్డి, జయమ్మ కుమారుడు ప్రవాస భారతీయుడు సుదర్శన్ రెడ్డి దాతృత్వంతో పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల మరోక పూర్వ విద్యార్థి బుగాట్టి షూ కంపెనీ నందు ప్రోడక్ట్ డెవలప్ మెంట్ మేనేజర్‌గా పని చేస్తున్న దువ్వూరు సురేష్ కుమార్ విద్యార్థులకు రుచికరమైన విందు భోజనాన్ని ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో చుంచులూరు ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడు విజయభాస్కర్ మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేయడం అభినందనీయమనీ, విద్యార్థులు దాతల సహకారాన్ని అందిపుచ్చు కొని బాగా కష్టపడి చదివి ఉన్నత స్థానానికి చేరుకో వాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విశ్రాంత ఎంఇఒ జొన్నా సత్యనారాయణ, మాజీ సర్పంచ్ దువ్వూరు జయదేవ్, గ్రామానికి చెందిన ఇరుకుమాటి మురళీధర్ రావు, ఓబులమ్మ, తంగేడుపల్లి సుబ్బయ్య, మల్లీశ్వరి, అశ్విని, ఉపాధ్యాయులు రమణయ్య, పెంచలరావు, మల్లిఖార్జున స్వామి, బాలాజీ, తిరుపాలు, రహీమ, రాజేంద్ర కుమార్, సునీత, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు ప్రధాన జిల్లా జడ్జి వారి కోర్టులో

ట్రాన్స్‌ఫర్ ఒరిజినల్ పిటిషన్ 194 / 2025

మెజర్స్ పోతీస్ పవర్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్,
రెప్రజెంటెడ్ బై మేనేజింగ్ డైరెక్టర్
ఓజిలి కృష్ణా రెడ్డి - పిటిషనరు

వర్సెస్

1. కొండూరు శ్రీనివాసులు రెడ్డి
మరియు 5 మంది - రెస్పాండెంట్లు

టు,
1. **దేవిరెడ్డి శీనమ్మ** (3వ రెస్పాండెంటు)
భర్త **చంద్రశేఖర్ రెడ్డి,**
2. **జ్యోతి మనోరమ,** భర్త **జగదీశ్వర రెడ్డి,**
T1, బాలాజీ రెసిడెన్సీ, 1వ క్రాస్, 3వ మెయిన్ రోడ్,
శ్రేయాస్ సురక్ష అపార్ట్‌మెంటు ప్రక్కన, సార్వభౌమ నగర్,
విజయ బ్యాంక్ లే-అవుట్, బిలేకహల్లి,
బెంగళూరు - 560076. అను వారలకు

పిటిషనరు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కోవూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో మీపై O.S.No.15/2011 నంబరున వేసి ఉన్న దావాను శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని వేరొక Competant కోర్టునకు ట్రాన్స్‌ఫర్ చేయమని కోరుచూ పై కోర్టు నందు పిటిషను వేసి ఉన్నారు. సదరు పిటిషను మీ నోటీసు నిమిత్తము **తే16-07-2025 దికి** వేసి ఉన్నది. కావున పై తేదిన **ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయముగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలను తెలియజేయ వలసినది. లేనియెడల పై పిటిషనును మీ పరోక్షమున విచారించి తీర్మానము చేయబడును.

//శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//
జి.శేషమ్మ, బి.ఎస్‌సి., బి.ఎల్.,
పిటిషనరు తరపు వకీలు, సెల్: **9247479252**

నేడు కావలికి వంగవీటి రాధాకృష్ణ రాక

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణ నడిబొడ్డున మాగుంట పార్వతమ్మ ట్రంక్ రోడ్డు పై ఏర్పాటు చేసిన బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, కాపు జాతి ఆణిముత్యం వంగవీటి మోహన రంగా కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జులై 2వ తేదీన జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొనాలని వంగవీటి రాధ కృష్ణను కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి, కావలి కాపు నేతలు, రంగా అభిమానులు విజయవాడలో సోమవారం కలిసి ఆహ్వానించారు. తప్పక విచ్చేస్తానని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

జనసేన నాయకులు కోర్టుకు హాజరు

ప్రజాశక్తి-కావలి: వైసీపీ ప్రభుత్వం జనసేన నాయకులపై అక్రమంగా 04-09-2023న 17 మందిపై పెట్టిన కేసు సోమవారం కావలి కోర్టులో వాయిదా సందర్భంగాఏ1 గా ఉన్న నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్,తో పాటు జనసేన నాయకులకు అండగా నెల్లూరు జిల్లా జనసేన లీగల్ సెల్ అధ్యక్షుడు చదలవాడ రాజేష్ నాయకుల తరపున వకాల్తా పుచ్చుకుని, అండగా నిలబడి, కోర్టుకు వచ్చి వాదించారు. తదుపరి వాయిదా ఆగస్ట్ 20తేదీకి వేశారు.

టిసిలు ఇవ్వకుండా 'శ్రీచైతన్య' వేధింపులు

ప్రజాశక్తి-కావలి.: తాము కట్టాల్సిన ఫీజు చెల్లిస్తామని తమ ఇద్దరు బిడ్డల టీసీలు ఇవ్వమని శ్రీచైతన్య యాజమాన్యాన్ని ఓ తల్లి అడిగింది. ఫీజు చెల్లిస్తేనే టీసీలు ఇస్తామని లేంటే ఇవ్వమని వేధిస్తున్నారని విద్యార్థుల తల్లి సోమవారం గ్రీవెన్స్‌డేలో కావలి ఆర్‌డిఓ ఎం. సన్నీ వంశీ కృష్ణకు వినతి పత్రం అందజేశారు. టీసీలకు వెళితే వాచ్మెన్ చేత బయటకి నెట్టేపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. ఇదే విషయమై మూడు రోజులకిందట డిప్యూటీ విద్యాశాఖ అధికారికి ఫిర్యాదుచేసిన పట్టించు కోలేదని అన్నారు. స్కూల్ యాజమా న్యం చెప్పిన ఫీజులన్నీ కట్టినప్పటికీ ఇంకా కట్టాలని అంటున్నారని అందులో సగం చెల్లిస్తామని చెప్పినప్పటికీ కూడా టీసీలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. శ్రీ చైతన్య స్కూల్ లో ఫీజులు భరించలేక మరొక స్కూల్లో చేర్చుకోవడానికి టిసిలు లేక ఇబ్బంది పడుతున్నామని అన్నారు. దీనివలన ఇద్దరు బిడ్డలకు తల్లి కి వందనం పథకం కింద వచ్చే 26 వేలరూపాయలను కోల్పోతున్నామని అన్నారు.

రౌడీషీటర్ అరెస్ట్..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని చింతోపు గ్రామానికి చెం దిన రౌడీ షీటర్ లేబూరు బాలాజీని అరెస్ట్ చేసినట్లు సో మవారం ఎస్ఐ వీరేంద్ర బాబు తెలిపారు. గత ఎన్నికలలో జరిగిన పాత గొడవలు దృష్టిలో ఉంచుకొని అదే గ్రా మానికి చెందిన ఎండ్లూరి నరేంద్ర అను అతనిని హత్య చేసేందుకు ప్రయత్నించిన కేసులో బాలాజీ నిందితుడని చెప్పారు. చింతోపు గ్రామంలోని తేజు లే అవుట్ వద్ద నరేంద్ర అనే వ్యక్తి క్రికెట్ చూస్తుండగా రౌడీ షీటర్ బాలాజీ, అతని స్నేహితులు మస్తాన్, సమీర్, షరీఫ్, సా జిద్ లు కత్తులతో, బీరు బాటిళ్లతో దాడికి పాల్పడిన ట్లు ఎస్ఐ వీరేంద్ర బాబు తెలిపారు. ఈ మేరకు వీరిపై కే సు నమోదు చేసి, అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన ట్లు తెలిపారు.

రొట్టెల పండుగకు పక్కా ఏర్పాట్లు

ప్రజాశక్తి-నెల్లూరు

లక్షలాది ప్రజలు విచ్చేసే రొట్టెల పండుగ కు పగడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు.జులై 6 నుండి పదవ తేదీ వరకు జరిగే రొట్టెల పండుగ ఏర్పాట్లను సోమవారం రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలసి మంత్రి నారాయణ పరిశీలించారు. రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారు నెల్లూరు నగరపాలక సంస్థకు అందజేసిన క్లీనింగ్ యంత్రాన్ని స్వర్ణాల చెరువులో గుర్రపు డెక్కను తొలగించే పనులకు ఉపయోగిస్తూ మంత్రి నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే విధంగా బారాషహీద్ దర్గా రొట్టెల పండుగకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, జులై 1 సాయంత్రం బారాషహీద్ దర్గా ఉత్సవ కమిటీ ప్రమాణస్వీకారం ఉంటుందని తెలిపారు. మంత్రి నారా యణ,వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కమిషనర్ నందన్ ,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-కావలి: పట్టణంలో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని బిసి ఐక్యత భవన్ రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి ప్రభాకర్, బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఉరిటి గోవిందు, బీసీ ఐక్యత భవన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్ని వరప్రసాదరావు సోమవారం ఆర్‌డిఓ వంశీకష్ణను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో రెండవ ముఖ్య పట్టణంగా,ఎ వన్ గ్రేడ్ మున్సిపాలిటీగా నియో జక వర్గ కేంద్రంగా కావలి పట్టణం ఉందన్నారు. కావలి పట్టణంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు లేకపోవడం వలన ప్రభుత్వ పాఠశాలలలో చదువుకున్న విద్యార్థులు పదో తరగతి పాస్ అయినప్పటికీ ప్రభుత్వ

వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

జూనియర్ డిగ్రీ కళాశాలలు లేకపోవడంతో ప్రయివేట్ కళాశాలలలో లక్షల రూపాయల ఫీజులు హాస్టల్ ఫీజులు డబ్బులు కట్టలేక పదో తరగతి పూర్తయిన నిరుపేద కుటుంబాలకి చెందిన విద్యార్థిని విద్యార్థులు చదువు మానివేసి వివిధ పనులకు వెళ్లి పోతున్నారన్నారు.దీనివల్ల కావలిలో ఉన్నత విద్యకు నిరుపేద విద్యార్థులు దూరం అవుతున్నారు.ఉన్నత విద్యకు బడ్జెట్లో వేలకోట్ల రూపా యలు రాష్ట్ర ప్రభుత్వం కేటా యించినప్పటికీ,ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలు లేకపోవడం వలన ప్రభుత్వ బడ్జెట్ కావలి పట్టణంలో నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థి విద్యార్థులకు అందడం లేదన్నారు. కావలి టౌన్ రూరల్ మండలంలో సుమారు లక్ష 50 వేల మంది జనాభా ఉన్నప్పటికీ ప్రభుత్వ జూనియర్ కళాశాల మరియు డిగ్రీ కళాశాలలు లేకపోవడం నిజంగా దురదృష్టం అని ప్రజలు అంటు న్నారు. ఇప్పటికైనా ఈ సమస్యను ఉన్నత అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కావలి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాల లు ఏర్పాటు చేయాలని తెలిపారు.

రెడ్ క్రాస్ సాంస్కృతిక పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి.:ప్రపంచ రక్తదాతల దినోత్సవాల సందర్భంగా కావలి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు అంశాలలో సాంస్కృతిక పోటీలను సోమవారం ప్రారంభించారు. రెడ్ క్రాస్ భవనంలో ఈ పోటీలను కావలి రెడ్ క్రాస్ పోషకసభ్యులు, 'కళాబంధు ' మన్నేమేల గోవిందరెడ్డి, ప్రముఖ పారిశ్రామిక వేత్త డి.వి.ఫణి కుమార్, ప్రముఖ గాయకులు సూరిశెట్టి రామచంద్ర రావు, టంగుటూరి జయశ్రీలు జ్యోతిప్రజ్వలన చేసి, ప్రారంభించారు. ఈ సందర్భంగా కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లా డుతూ, విద్యార్థులలో రక్తదానం పై అవగాహన పెంచేందుకు ఈ పోటీ లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సోమవారం నుండి శనివారం వరకు పోటీలను నిర్వహించి, ఆదివారం విజేతలకు బహుమతి ప్రదానం చేస్తామన్నారు. సోమ వారం లలితగీతాల నిర్వహించగా, పలు ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్ర మంలో కావలి రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కె హరినారపరెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదన రావు, పాల్గొన్నారు.

హెచ్ఎం భాస్కరయ్యకు ఘన సన్మానం

ప్ర జా శ క్తి - తో ట ప ల్లి గ ూ డ ూ రు :మండలంలోని ఈదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల ప్రధానోపాధ్యాయులు ఎన్. భాస్కరయ్య దంపతులకు సోమవారం ఘన సన్మానం జరిగింది. భాస్కరయ్య పదవీ విరమణ కార్యక్రమాన్ని పురస్క. రించుకొని ఈ సన్మానం చేపట్టడం జరిగింది. 42 సంవత్సరాల సుదీర్ఘ సర్వీసు చేసిన భాస్కరయ్య పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, అంతేకాకుండా పదవ తరగతి ఫలితాలలో

సన్మా నం చేస్తున్న దృశ్యం

అత్యుత్తమ ఫలితాలను సాధించిందని, విద్యా కమిటీ చైర్మన్ రాజేష్, పచ్చ మధులు కొనియాడారు. నీటి సంఘం అధ్యక్షులు రాపర్ల మల్లిఖార్జున ప్రసాద్ చౌదరి (బాబునాయుడు) మాట్లాడుతూ ఇలాంటి ప్రధానోపాధ్యాయులు వలన పాఠ శాలలు సర్వ తో ముఖాభివృద్ధి సాధిస్తాయని కొని యాడారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఎ. వెంకటేశ్వర్లు, ఉదయ భా స్కర్, అక్రమ భాష, నాగరాజు, చె రుకుమూడి శ్రీనివాసులులను ప్ర త్యేక అభినందనలు తెలియజేశారు.

4న మండల స్థాయి స్విమ్మింగ్ పోటీలు

ప్రజాశక్తి-కావలి: విశ్వోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ (డిఆర్) దొడ్ల రామచంద్రారెడ్డి జయంతి సందర్భంగా కావలి మండల స్థాయి స్విమ్మింగ్ కాంపిటీషన్స్ జూలై 4వ తేదీన జవహర్ భారతి కళాశాలలోని డి ఆర్ స్విమ్మింగ్ పూల్‌లో ఉదయం 7 గంటల కు పోటీలు నిర్వహించబడును ఈ పోటీలు బాలికలకు, బాలురకు వేర్వేరుగా నిర్వహించడం జరుగుతుంది. అండర్ 10 కేటగిరి కి 25 మీటర్స్ అండర్ 14 కి,50 మీటర్స్ అండర్ 16 కి 100మీటర్స్ అండర్ 19 కి 100మీటర్స్ ఓపెన్ మెన్ అండ్ ఉమెన్ కేటగిరికి 100 మీటర్స్ నిర్వహించబడును. ఈ పోటీలన్నీ" ఫ్రీ స్టైల్ "పద్ధతిలో నిర్వహించబడును.

డిప్యూటీ కమిషనర్‌కు సమ్మెనోటీసు

ప్రజాశక్తి-నెల్లూరు: ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జూలై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో మున్సిపల్ కార్మికులు పాల్గొంటున్నామని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి కే. పెంచల నరసయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, పోరాడి సాధించుకున్నటువంటి కార్మిక చట్టాలను మార్పు చేసి, నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడానికి నిరసిస్తూ జులై 9 వ తారీఖున దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో మున్సిపల్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్, ఎన్. మాలకొండయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సుజాతమ్మ, సునీల్, శ్రీనివాసులు, రాము, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన పూడికతీత పనులు

ప్రజాశక్తి-నెల్లూరు: రాష్ట్రంలోని పట్టణాల్లో మురుగు కాలువల పూడికతీత పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు పొంగూరు నారాయణ ఆదేశించారు. సోమవారం 45 వ డివిజన్ పొగతోటలో కాలువ పూడికతీత పనులను మంత్రి నారాయణ పరిశీలించారు. విపరీతమైన చెత్త పేరుకుపోయి, మురుగు నీరు పోయే మార్గం లేని కాలువలు వెంబడి మంత్రి స్వయంగా పర్యటించి మున్సిపల్ సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మున్సిపల్ కమీషనర్ నందన్, స్థానిక నాయకులు తాళ్ళపాక అనూరాధ, ఇతరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకువచ్చిన పి-4 విధానంలో జిల్లా నుండి ఉన్నత స్థాయికి ఎదిగిన వారు ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకోవాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ పిలుపు నిచ్చారు. సోమవారం నెల్లూరులోని ఆధునీకరి ంచిన వీఆర్సీ పాఠశాలలో నర్సరీ నుండి ఐదు వరకు తరగతులు ప్రారంభించారు. ఆధునిక హంగులు అద్దుకొని కార్పొరేట్ పాఠశాలలనే తలదిన్నే విధంగా తయారైన వి ఆర్ సి మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలను చూసి తల్లిదండ్రులు అచ్చెరువొం దారు. మట్టి అవసరం లేకుండా, నీరు, పోషకాల ద్రావణం ద్వారా కూరగాయలు, పండ్లు లేదా ఇతర మొక్కలను పెంచే పద్ధతైన హైడ్రోపోనిక్స్ లాబ్ ను పాఠశాలలో ఏర్పాటు చేయటం మంత్రి నారాయణ ముందు చూపుకు నిదర్శనం. అక్కడకు విచ్చేసిన తల్లిదండ్రులు, చిన్నారులతో మంత్రి నారాయణ ముచ్చటించి వారి సంతోషంలో పాలుపంచు కున్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, డిఇఓ బాలాజీ రావు, ఇతరులు పాల్గొన్నారు.

నేడు పెద్ది ప్రభావతమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో డాక్టర్స్ డే వేడుకలు

ప్రజాశక్తి కోవూరు :కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రం, ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యులకు మంగళవారం డాక్టర్ డేను పురస్కరించుకుని పెద్దిప్రభావతి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సన్మానాలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్

మారుతీ నాగార్జున తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్స రాలుగా ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలను ట్రస్టు ద్వారా నిర్వహిస్తూనే ఉ. ఉన్నామన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో వైద్యులు చేసే సేవలు వెలకట్టలేనివని, కరోనా సమయంలో వారు చూపిన తెగువ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమన్నారు. అటువంటి వారికి సన్మానం చేయడం తమ ట్రస్టు అదృష్టంగా భావిస్తున్నా మన్నారు.

పాఠశాలలో పరిశీలన

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

ఈనెల 7న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మూలపేటలోని బాలికోన్నత పాఠశాల ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేస్తారని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు మూలపేట బాలిక ఉన్నత పాఠశాల ఆధునీకరణ పనులను మంత్రి, నగర కమీషనర్ నందన్ తదితరులతో కలిసి పరిశీలిం చారు.పాఠశాల ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు.

ప్రైమరీ తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి నెల్లూరు కార్పొరేషన్

అంతర్జాతీయ ప్రమాణాలతో డిజిటల్ విద్యనందించేందుకు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో సోమవారం విఆర్ హైస్కూల్లో ప్రైమరీ తరగతులను లాంఛనంగా ప్రారంభించారు. తొలిరోజు చిన్నా రులతో పాటు విఆర్‌సికి వచ్చిన తల్లితండ్రులతో సందడి వాతా వరణం నెలకొంది. విఆర్ హైస్కూల్లో ఏర్పాట్లు, తరగతి గదులు డిజిటల్ విధానం, క్లాస్ రూమ్స్ , ప్లే గ్రౌండ్ చూసి విద్యార్థులు తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారని మంత్రి తెలిపారు. విఆర్‌సి తరహాలో మరో రెండు స్కూల్స్‌ని సిద్ధం చేసేందుకు డిఎస్ఆర్ కంపెనీ ,ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముందుకు రావడం అభినందనీయమన్నారు. జయింట్ కలెక్టర్ కార్తిక్, మున్సిపల్ కమిషనర్ నందన్ ఉన్నారు.